# ఒక 'సామాజిక స్పృహ' డైలాగ్

పిశుపాటి ఉమామహేశ్వరమ్

"ఏవారు రచయితలు కదా! ఏ(మ)నుకోక పోతే ఒక్కమాట."

"అనుకునేదేముందీ ఫర్లేదు చెప్పండీ."

"ఏమీలేదు. ఎంతసేపూ అమ్మాయిల అబ్బాయిల కథలూ, ప్రేమ కథలూ సెక్స్ కథలూ 'సీరియలించి' మా ప్రాణాలు తీయకపోతే కాస్త మంచి రచనలు చెయ్యకూడదూ—"

"మంచి రచనలంటే"

"అంటే....అంటే .... ఇప్పుడు నేను చెప్పినవన్నీ కాని రచనలు."

"ఇంకా వేరే సమాజానికి పనికొచ్చే రచన లేమిటండీ....అబ్బాయిలూ అమ్మాయిలూ ఈ సమాజంలోనివారు కారా! వాళ్ళ మధ్య ప్రేమా, సెక్సూ లేవా...."

"ఉన్నాయి. కాదనను. కానీ కేవలం వాళ్ళను వేర్రెత్తించేవే రాయకపోతే మొత్తం సమాజానికి ఉపయోగించేవి.... సామాజిక స్పృహ ఉన్నవీ...."

"సామాజిక స్పృహంటే"

"....అంటే సమాజాన్ని దృష్టిలో ఉంచుకుని రాసేవి...."

"ఓ సుబ్బారావు....ఓ వెంకట్రావు....ఓ పరంధామయ్య....ఓ మాలతి....ఓ మాధవి ....ఓ సుభద్రమ్మ....వీళ్ళందర్నీ గురించి రాస్తున్నామంటే వాళ్ళందరూ సమాజంలోని భాగమేగా....అంటే సమాజాన్ని స్పృహలో ఉంచుకు రాస్తున్నట్టేగా...."

"అదికాదు నా ఉద్దేశం— సామాజిక స్పృహంటే సమాజాన్ని స్పృహలోకి తెప్పించేదీ అనర్థం....సమాజాన్ని ఉద్ధరించేది...."

"అదిగో అభిప్రాయం మార్చేరు. పోనీ దానికీ ఒప్పుకుంటాను. ఉద్ధరించడానికి సమాజమేమైనా పతనమైపోయిందా ..."

"కాక....సమాజమేమన్నా మంచిస్థితిలో ఉందంటారా....ఎక్కడ చూసినా అవినీతీ స్వార్థం....కపటం .... మోసం .. పేదల దోపిడీ....ఇవన్నీ సమాజాన్ని పట్టిపీడిస్తున్న పీడలు కావంటారా."

"నిశ్చయంగా అవును"

"అటువంటప్పుడు వాటన్నిటినీ పారదోల డానికి మీ రచయితలందరూ ఎందుకు పూనుకోరు."

"ఎందుకు పూనుకోవాలి"

"....ఎందుకంటే మీ రచనల్ని సమాజం చదూతోంది కనక...."

"చదూతోందే కానీ రాయించుకోట్లేదు కదా! రాయించుకోనివాళ్ళకి ఇలారాయి అనే హక్కెక్కడుంది."

"డైరెక్టుగా రాయించుకోకపోయినా వాళ్లు పుస్తకాలు కొని చదవడంమూలాన్నే కదా సర్క్యులేషన్ పెరిగేది. దానిమూలాన్నే కదా పబ్లిషర్ అతికి మీకు పారితోషికాల్నిచ్చేది. పాఠకుల్లేకపోతే రచయిత లుంటారా...."

"పాఠకుల్లేకపోయినా రచయితలు ఇచ్ఛితంగా ఉంటారు. అసలొకడు రచయితగా మారినప్పుడు పాఠకులూ ప్రేక్షకులూ వుండరు. తర్వాతనే వస్తారు. అది వేరే సబ్జెక్టనుకోండి. పోతే ఇది చెప్పండి. ఈ రచనలన్నీ సమాజం మొత్తం చదూతోందా లేక చదువొచ్చిన వాళ్ళు మాత్రమే చదూతున్నారా?"

"పోనీ చదువొచ్చిన వాళ్ళు మాత్రమే చదూతున్నారనుకోండి...."

"మన సమాజంలో చదువొచ్చిన వారి శాతం తమకు తెలిందే కాదుగదా."

"అవునూ"

"ఆమాత్రం చదువొచ్చిన వారిలో గూడా అందరూ చదూతున్నారంటారా."

"చదవరనుకోండి. ఐనా మీ రచయితలు పుస్తకాలవరకే పరిమితం కాదుగదా, రేడియోల ద్వారా, సినిమాల ద్వారా చదువురాని వాళ్ళ దగ్గరగ్గూడా వెడతారు గదా—"

"ఇటొచ్చారా....సరే....ముందు చదూతున్న వాళ్ళనిగూర్చి మాట్టాడుకోటం ఐపోయేక చదువురాని వాళ్ళనిగూర్చి మాట్టాడుకుందాం.. ఏం...."

"సరే"

"ఐతే ఈ చదివేవాళ్లు గూడా కేవలం సాహిత్యాభిలాషతో చదూతున్నారా లేక కాలక్షేపం కోసం చదూతున్నారా—"

"అంటే...."

"అంటే....ఈ పాఠకుల్లో సాహిత్యం మీది మమకారంతోనూ, ఆసక్తితోనూ, ఉత్సాహంతోనూ చదివేవాళ్ళెంతమందీ-'ఏవీ తోచట్లేదు ఓ పుస్తకంవుంటే ఇవ్వండొదినా' -అనే బాప తెంతమందీ...."

"ఎలాగైతేనేం....అందరూ చదూతున్నారుగా."

"ఎక్కాలూ చదూతారు చిన్నప్పుడు. ఏమిటి ప్రయోజనం, నిజమైన సాహితీ పిపాసతో చదివేవాళ్ళూ, మంచీ చెడూల్నీ, ఉత్తమాధమాల్నీ బేరీజు వేసుకుని మంచి సాహిత్యాన్ని మనసా వాచా ఆదరించేవాళ్ళకీ ఆఫీసు లంచవర్స్‌లోనూ, బస్టాపుల్లోనూ, ప్రయాణాల్లోనూ, మధ్యాన్నం నిద్రరాక కొట్టుకుంటూ అడ్డమైన చెత్తా చదివేవాళ్ళకీ తేడాలేదంటారా."

"తెలివి ఉపయోగించి గీతలు గీకండి, ఎంతచెడ్డా పాఠకులు పాఠకులే—"

"నిజమే కాదన్ను—"

"మరటువంటప్పుడు పాఠకుల్లో ఈ గ్రేడింగ్స్ ఎందుకు."

"ఎందుకంటే నేను వర్ణించిన మొదటి తరగతి వారికి సాహిత్యం అనేది ఒక 'మానసోల్లాసకరమైన ప్రక్రియ'. వాళ్లు అందులో వెతికేది కొత్త కొత్త ఊహలూ, కొత్తరకం ఆలోచనలూ, కొత్త సొగసులూ, కొత్త గుబాళింపులూను. వాళ్ళకి సాహిత్యం ఒక క్రీడ. అటువంటివారు జన్మతః సంస్కారవంతులై ఉంటారు. రచయితలు వాళ్ళకి మానసోల్లాసాన్ని కలగజేసేవే రాయాలి గానీ నీతులు రాయక్కర్లేదు కొత్తగా ఎడ్యుకేట్ చేయడానికి. రెండో తరగతి వాళ్ళకి కాలక్షేపం బఠాణీలెంతో పత్రికలూ నవల్లూ గూడా అంతే. వాళ్ళు వాటినుండి ఆశించేది కాలక్షేపం మాత్రమేగానీ మరోటీ మరోటీకాదు. కాలక్షేపం కోరేవారికి ఈ ప్రపంచానికి భిన్న

మైన ప్రపంచం కళ్ళముందుంచినే కానీ వాళ్ళకి సాహిత్యం రసవత్తరంగా ఉండదు. అందుకే నేటి సాహిత్యం వెర్రితలలు వేస్తోంది...."

"భూమి గుండ్రం అన్నట్టు తిరిగి తిరిగి నా పాయింటుకే వొచ్చారు. అలాంటి వాళ్లలో గూడా ఉత్తమాభిరుచుల్ని కల్గించి వారి జీవితాలు మరింత ఉత్తమంగా మలచుకునేట్టు మంచి రచనలు చేయరాదా అనే నేనడిగింది. అదీగాక...."

"ఆగండాగండి. ముందు దానికి సమాధానం చెప్పేక తర్వాతి ముక్క అందుకుందురు గాని. ఈ కాలక్షేప సాహిత్య పాఠకులమీద మీకెందుకింత జాలి అని అడగవచ్చునా నేను? చెత్తో చెదారమో ఒక విషయాన్ని చదివేవరకూ ఒకడు వదిగాడంటే అర్థమేమిటి, సాహిత్యాన్ని కనీస మాత్రలో జీర్ణించుకోగల లేశ మాత్రపు సంస్కారమైనా ఉందనేగా అర్థం. అటువంటి మినీ సంస్కారుల జీవితాలు మరింత ప్రకాశవంతం, చైతన్యవంతం కావడానికి ప్రత్యేకంగా ఇవేళ నాలాంటివాడు కలంపట్టి ఏం రాయాలి... రాయడానికి వ్యాసుళ్ళు, వాల్మీకులూ, వేమనలూ, 'భగవద్గీత'లూ ఏం మిగిల్చారు గనక....మనిషి మనిషిగా బ్రతకడానికి మళ్ళీ ఈనాడు నాలాంటివాడెవడూ ఏ నీతులూ ఉద్బోధించక్కర్లేదు. చిన్నప్పుడు స్కూల్లో గోడలమీద రాసిన

సత్యమునే పలుకవలెను
అబద్ధము లాడరాదు
ఆరోగ్యమే మహాభాగ్యము
పెద్దలను గౌరవించవలెను
స్వార్థము పనికిరాదు
మోసము పాపము
ఇతరులకు మేలుచేయవలెను

అన్న నీతివాక్యలు చాలవా? వేస్తారు తీయించిన గుంజిళ్ళు చాలవా? పెద్దలు కొట్టిన దెబ్బలు చాలవా? ఎవరంతటవాళ్ళు వాళ్ళైనాక ఏ వెధవపనైనా ఎవరూ అజ్ఞానంతోనే చేయరు. దాన్నుండి తప్పించుకునే మార్గాలన్నీ సిద్ధపరచుకునే మరీ తెలివిగా చేస్తారు. వాళ్లకింకా నీతులు రాసేం ప్రయోజనం...."

"వాళ్లు కాకపోతే చుట్టూ ఇంకా బోలెడు మంది అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్నారు. అనేకమంది సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా దోచుకోబడ్తున్నారు ఈ దోపిడీ విధానాన్ని, ఈ వర్గ వ్యత్యాసాల్ని రూపుమాపేందుకూ, పీడితవర్గాల్ని చైతన్యవంతం చేసేందుకూ రచనలు చెయ్యాల్సిన బాధ్యత మీకు లేదా ___"

"బాధ్యతా....హ్హా హ్హా హ్హా హ్హా....జోకులేస్తారండీసార్ బాధ్యతట బాధ్యత .... దేన్ని గురించి బాధ్యత. ఎందుకు గురించి బాధ్యత.

ఎక్కడో ఓ క్లర్కు కోమలరావు ఓ వందకి కక్కుర్తిపడి కాగితం నొక్కిపడ్తే, ఓ కంట్రాక్టరు కక్కుర్తిపడి బస్తాకి పది బస్తాలు ఇసుక కలిపితే, ఓ నాయకుడు అర్ధరాత్రి ఓట్లు కొనుక్కుంటే, ఓ పడుచుపిల్ల చీకట్లో దుకాణం తెరిస్తే - వీళ్లందరికీ దూరంగా మరెక్కడో ఇంకోవూళ్లో కూర్చున్న నాలాంటి రైటర్‌గాడు తప్పునాయన్లారా అంటే ఏమిటి ప్రయోజనం. అర్భకత్వంనించీ, అరాచకం రేకెత్తించే వరకూ ఎవడికి లాభసాటియైన 'జీవిక' వాడెన్నుకునే ఈ రోజుల్లో ఎవరే వెధవపనిచేసినా అజ్ఞానంతో కొట్టుమిట్టాడుతూ చేశారంటే మీరు నమ్ముతారేమో కానీ నేన్నమ్మను. ఎవడిబతుకు వాడికి ముఖ్యం. ఎవడి అవసరాలు గడవడం వాడికి ముఖ్యం. బామ్మగారూ గారెలెలా చెయ్యాలని అడిగి పప్పు నానబొయ్యాలి అనగానే నానబోసొచ్చి మళ్ళీ ఏంచెయ్యాలన్నంతగా ప్రతిక్షణం మన నీతుల్ని రిఫర్‌చేస్కుంటూ బతికే తీరికా వోపికా ఎవరికీలేవు ఈ రోజుల్లో___"

"మరయితే మీరంతా ఎందుకు రాస్తున్నారు.'

"ఆ పాయింటుకే వొస్తున్నాను, చెప్పనివ్వండి మరి. మెజారిటీ పాఠకుల సంగతైపోయిందిగదా....ఇక ధనికులు పేదలూ దోపిడీలూ వర్గాలూ, చైతన్యాలూ అంటూ హాట్ షాట్ పదాల్నుపయోగించేరు కదా___ వాటిగురించి మాట్లాడుకుందాం. ధనికుడు పేదవాణ్ని దోస్తున్నాడూ అంటే వాడికి తెలీకనే, అది అన్యాయమనీ, అక్రమమనీ గుర్తించకనే చేస్తున్నాడా ఆ మహాత్ముర్యాన్ని .... రూపాయి పెట్టుబడితో వంద రూపాయలు సంపాదించి పదితరాలు దర్జాగా గడిచిపోడానికి పునాదులేస్కునే వాడిముందు పురాణాలూ ఇతిహాసాలూ కొట్టుకుపోగా లేంది మీ నీతులూ మానీతులూ నిలుస్తాయా. పోతే ఇక పీడితవర్గాల్ని తీస్కుందాం.... వాళ్లు తరతరాలుగా నిరక్షరకుక్షులు. మీరూ నేను కామందుమీద తిరగబడి భవిష్యత్తునేలా బంగారుబాట చేస్కోవొచ్చో వివరిస్తూ ఎంత సాహిత్యాన్ని ఉత్పత్తిచేసినా వాళ్లవరకూ వెళ్లవు. ప్రజల 'వహ్వా' 'ఓహో'లు తప్ప. అటువంటప్పుడు ఏందుకీ సాహిత్యం. రేడియో ఎంత అవకాశవాణో మీకు తెలీంది కాదుగదా, మంత్రిగారి ఉపన్యాసంలా అంకెల వివరాల్తో కడుపునింపడమే దానిపని. రావణ రాజ్యంగూడా రామరాజ్యం కన్నా ఎన్ని విధాల మెరుగో రాయాల్సిన దుస్థితి రేడియో రైటర్సది. అక్కడా వాడికి స్వాతంత్ర్యం లేదు. ఇక సినిమాలన్నారు. మద్రాసు తీస్కుపోయి ఐదువేలో పదివేలో చేతిలో పెట్టే వాడితాలూకు పదిలక్షల పెట్టుబడీ తిరిగొచ్చేట్టు రాయాలా, లేకపోతే మీకూ మీకూ నచ్చేట్టు రాయాలా....అక్కడా రచయిత స్వతంత్రుడు కాదు. కాబట్టి వాళ్ళ దగ్గర్నించి ఏదో ఆశించడం మీ తప్పు. వాడ్రాసింది మన ట్యూను సరిపడిందా లేదా అని బేరీజు వేస్కోడమేమో కర్తవ్యం. అంచేత దోపిడీల్నరికట్టే వ్యవహారం - దోపిడీగాళ్ళు తప్పితే దేశాధినేతలు చూస్కోవాల్సిన విషయం తప్పితే రచయితది కాదు. అసలు వీళ్ళిద్దర్నీ శాసించే హక్కు రచయిత చేతిలో పెడ్తే దేశం ఏ నాడో బాగుపడేది. మీరీప్రశ్న అడిగే అవకాశమే కలిగుండేది కాదు. ఖర్మ కొద్దీ వాళ్ళిద్దరూ రచయితనే డిక్టేట్ చేస్తున్నారు. కాబట్టి రోజులిలా తగలబడ్డాయి. పోతే అఖరుగా 'ఫలానా విధంగా రాయాల్సిన బాధ్యత మీకు లేదా' అని నిల్దీశేరే....తప్పు. ఇప్పుడంటే అలా అన్నారు గానీ ఇంకెప్పుడూ ఇంకెవరిముందూ అలా అనకండి .... రచయితని 'ఫలానా విధంగా ఎందుకు రాయవు' అనడగడానికి మీకేం అధికారం వుంది? మీరేం వాణ్ని తయారుచేశారా లేక సమాజశ్రేయస్సు కోసం ఎప్పాయింట్ చేశారా, అన్ని వసతులూ కల్పించి. అసలు రచయితంటే ఎవరు? బుఱ్ఱలోని భావాల్ని కాగితంమీద పెట్టగలిగేవాడు. అలా పెట్టగలన్న 'గుల' వున్నవాడు వాడి యోగ్యత మేరకు రచయితగా రూపొందుతున్నాడు. వాడి మూలాన్ని లాభనష్టాలేమిటో అనుభవిస్తూ తన మానాన్న తను బతుకుతున్నాడు. 'రాయడం' అన్న గుణం తప్పిస్తే వాడూ మీలాంటి వ్యక్తే. మీతోపాటే, చాలీచాలని జీతంతో బాధపడ్తున్నాడు. మీతోపాటే

కిరసనాయిలు డబ్బా పుచ్చు సని క్యూలో నిలబడ్తున్నాడు. మీలాగే రోడ్డుమీద రేషన్ దొరక్కపోతే బ్లాకులో కొ క్కుంటున్నాడు. మీలాగే మీతోపాటుగా అ రకాల సాంఘిక అన్యాయాలకీ గురవుతున్నా ు. ఒకేసమయాన ఒకే అన్యాయానికి మీరిద్ద గురవుత్తూంటే దాన్ని ఎలుగెత్తి చాటి స ద్దాల్సిన మహత్తరమైన బాధ్యత వాడి వ క్కడిమీదే ఎందుకుండాలి? మీరు మాత్ర ఎందుకు మీన్నకుండాలి? రాసేవాణ్ని రా ల్లో చూపించమని అడిగేదాన్ని రాయలేనివా ్ళ మీరు చేతల్లో, ఎందుకు చూపించకూడదు? 'సా మాజిక స్పృహ' అనేది రచయితలకి మాత్ర మే సంబంధించిన విషయం కాదు సార్. పౌరులందరిదీను. పౌరులందరిమీదా రచయ తల్ని వేళ్ళమీద లెక్కెట్టొచ్చు....ఇంతమం ు వొదిలేసినదాన్నీ వీడొక్కడు ఎందుకు భుజానికెత్తుకోడు? అన్నదీ అర్థంలేని ప్రశ్న. ఐతే ఎందుకు రాస్తున్నారు అనీ ఇందాక అడిగేరే....మీకు దురదేస్తే గోక్కున్నట్టు ాడికి 'గుల' పుడ్తే రాస్కుంటున్నాడు. వాడికి ష్టమైంది రాస్కుంటున్నాడు. వాడికి చేత ంది రాస్కుంటున్నాడు. చేతనైనట్టు ాస్కుంటున్నాడు. బుర్ర లెవెల్స్‌నిబట్టి రచన ెవెల్స్ మార్తాయి.

అది అబ్బాయి అమ్మాయి సాహిత్యాలే కాదు, అణగడుగు సాహిత్యాలే కాదు ఏమైనా కావచ్చు. రచన ఓ రచయిత పుట్టిపెరిగిన వాతావరణం మీద, చదువు సంస్కారాల మీద. ఆలోచనా విధానం మీద ఆధారపడుంటుంది తప్పితే మిగతా విషయాల్లో దేనికీ లొంబడివుండదు. ఆ విషయంలో అతను సర్వస్వతంత్రుడు ఉద్యానవనంలో ఎక్కడ ఎప్పుడు ఏ పువ్వు పూస్తుందో చెప్పలేనట్టే సాహితీవనంలో ఎప్పుడు ఎల్లాంటి రచన వెలువడ్తుందో, యెవర్ని అలరిస్తుందో చెప్పలేం. ఒకడు ఒక విధంగా రాసి వాడి అదృష్టంకొద్దీ అది కొంతమందికి నచ్చి ఉపయోగపడినంత మాత్రాన ఇంకొణ్ని యిలా నడిరోడ్డుమీద నిలబెట్టి నువ్విలా యెందుకు రాయవు అనీ నిలదీయక్కర్లేదు. ఎవడికి నచ్చింది యెవడికి లాభసాటైంది వాడ్రాస్కుంటాడు. వాటిల్లోంచి మీ ఛేస్టుకు సరిపడ్డది ఏరుకుని తృప్తిపడ్డం మాత్రమే మీరు చేయవలసిన పనిగానీ-చొక్కాలు చింపుకునే సాహిత్యం రాసేవాడు అలా బతకట్లేదు. అలా బతకనివాడికి అలా రాసే అధికారం లేదు. ఒకవేళ నమ్మింది ఆచరిస్తూ, ఆచరించేది రాసినా వాడికి యెంతమంది సపోర్టిస్తారు? వాడిజీవితం జైళ్ళపాలూ, ఎన్‌కౌంటర్స్‌పాలూ కాకుండా యెంతమంది అడ్డుకుంటారు.... అన్న విషయాలు దృష్టిలో వుంచకుండా రచయితని డిమాండ్ చేసే అధికారం మీకు లేదని గుర్తుంచుకోండి. ఓ పువ్వు పూసినట్టుగానే రచయిత ఉద్భవిస్తాడుగానీ అందులో మీ ప్రమేయమేమీలేదు. కాబట్టి వాణ్ని ... అధికారంగానీ, మరే హక్కుగానీ మీకు ... అర్థమైందా మాట్లాడ్రేం .... (అరె ... పృచ్ఛకుడు___యెప్పుడో జారుకున్నట్లు ... మనం గమనించనేలేదు ఛీ....ఏం మను ... ప్రశ్న అడిగి జవాబు వినే వోపికగూడ ... వాళ్ళకోసం ఏదో ప్రత్యేకమైన స్పృహ ... రాయాల్ట .... అక్కడికి వాడింకా ... లోనూ, దుర్మార్గంలోనూ బతకడానికి ... సామాజిక స్పృహలేని రచనలేవీ ... వరకూ తారసపడకపోడమే కారణమైన ... బానేవుంది....నరకం అంటూ ఉం ... తన పాపప్రవృత్తికి నా సామాజికస్పృహ లేని రచనలే కారణమైనట్టు చెప్పి నా ... వేయించేట్టున్నాడు .... ఛ .... అనవసం ... టైం వేస్టయింది .... ఈలోపు ఓ ... రాస్కున్నాబావుండేది .... యాభై ... లొచ్చేవి....)


చెట్టు ఒకటే - శాఖలు రెండు

ఉమ్మిడి రామయ్య చెట్టి గురుస్వామి చెట్టి అండ్ కో
23/25, ఎన్. ఎస్. సి. బోస్ రోడ్,
మద్రాసు-600 001.
ఫోన్స్: 31902 & 31758

ఉమ్మిడి సారధి జ్యూయలర్స్
మాంబలం,
40, పాండీ బజార్,
మద్రాసు-600 017.
ఫోన్: 442500

నాణ్యమైన వజ్రాలకు
కళాత్మకమైన బంగారు నగలకూ
అందమైన వెండి పరికరాలకూ

నిలయమైన చోట్లు